క్లుప్తంగా

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



మొక్కలు పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి

శ్రీకాకుళం: ప్రతీ వ్యక్తి ఏడాదికి ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని మహాత్మజ్యోతిబా పూలే ఏపీ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. గురు పూజోత్సవం సందర్భంగా గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది పాల్గొన్నారు.

నాక్ బృందం పరిశీలన



నాక్ కమిటీకి నివేదిక అందజేస్తున్న ప్రిన్సిపాల్ నాగోజీ, అకడమిక్ ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఫార్మసీ కళాశాలను నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సెల్ (నాక్) బృందం బుధ, గురువారాల్లో పర్యటించింది. కళాశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, పూర్వ విద్యార్థుల ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కేఈవీ నాగోజీతో కూడిన బృందం సభ్యులు అకడమిక్ వ్యవహారాలు, ప్రమాణాలను వివరించారు. కళాశాల ప్రగతి, ప్రమాణాల ఆధారంగా కమిటీ సభ్యులు గ్రేడ్ ఇస్తారు. నాక్ ద్విసభ్య కమిటీ సభ్యులు రెండు రోజపాటు కళాశాలలో ప్రతి అంశాన్ని భౌతికంగా, నివేదిక ఆధారంగా తెలుసుకున్నారు.

వెయిట్‌లిఫ్టింగ్ విజేతలకు అభినందనలు



వర్షిత, హేమశ్రీలను అభినందిస్తున్న ఎమ్మెల్యే శంకర్

గార: మండలంలోని ఆడవరం గ్రామానికి చెందిన గుజ్జల వర్షిత, బూరవెల్లి గ్రామానికి చెందిన దూబ హేమశ్రీలు రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఇటీవల అనకాపల్లిలో జరిగిన పోటీల్లో వర్షిత జూనియర్, సీనియర్ విభాగాల్లో స్ట్రాంగ్ ఉమెన్, బెస్ట్ లిఫ్టర్‌తో మూడు పతకాలు, హేమశ్రీ సీనియర్ విభాగంలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించింది. వీరిని ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం అభినందించారు.

ఏకగ్రీవంగా ఎంఎఫ్‌సీఎస్ కార్యవర్గం ఎన్నిక

ఎచ్చెర్ల క్యాంపస్: బుడగుట్లపాలెం మెరైన్ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ (ఎంఎఫ్‌సీఎస్) ఎన్నిక గురువారం ఏకగ్రీవమైంది. 2023 జూలైలో ఈ ఎన్నిక కోర్టు వరకు వెళ్లటంలో వాయిదా పడింది. ఎన్నికకు ఒకవర్గం దూరంగా ఉంది. దీంతో మరోవర్గం వారు డైరెక్టర్లను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చీకటి శ్రీరాములను ఎన్నుకున్నారు. అతిసమస్యాత్మక గ్రామం కావటంతో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.



శ్రీకాకుళం కల్చరల్: లయన్స్‌క్లబ్ హర్షవల్లి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం



శ్రీకాకుళం: రిమ్స్ నర్సింగ్ కాలేజీలో గురుపూజోత్సవం



ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో టీచర్స్ డే ఉత్సవాలు

గురువులే స్ఫూర్తిప్రదాతలు

ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని వక్తలు పేర్కొన్నారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ గురువులను అధికారులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు సత్కరించారు. విద్యాభివృద్ధికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం అర్బన్: గాంధీ స్మృతివనంలో రాధాకృష్ణన్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కమిటీ ప్రతినిధులు



జి సిగడాం: మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, నాయకులు, అధికారులు



శ్రీకాకుళం న్యూకాలనీ: సత్కారం అందుకున్న ప్రైవేటు ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే శంకర్, డీఈఓ, అపుస్మా సంఘ నాయకులు



శ్రీకాకుళం అర్బన్: ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న మానవతా సంస్థ ప్రతినిధులు



ఎచ్చెర్ల క్యాంపస్: అల్లినగరం ఉన్నత పాఠశాలలో టీచర్స్ డే ఉత్సవాలు



గార: శ్రీకూర్మం హైస్కూల్లో విశ్రాంత హెచ్ఎం నందికేశ్వరరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళం: పీఎస్ఎన్ మున్సిపల్ హైస్కూల్లో ఉపాధ్యాయులకు సత్కారం



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బలగ మున్సిపల్ హైస్కూల్లో టీచర్లకు సన్మానం



ఎచ్చెర్ల: డిమత్స్యలేశంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మండల క్రైస్తవ సంఘం ప్రతినిధులు



రణస్థలం: బంటుపల్లిలో ఎంఈఓ-2 లావణ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



గార: ఉపాధ్యాయులకు నమస్కరిస్తున్న కొర్ని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



శ్రీకాకుళం రూరల్: గురువులను సత్కరిస్తున్న నైరా సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్



శ్రీకాకుళం రూరల్: పెదపాడు గురుకులంలో ప్రిన్సిపాల్ జ్యోతిని సత్కరిస్తున్న సూర శ్రీనివాసరావు



ఎచ్చెర్ల: లావేరు మండలం బుడుమూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీచర్లు



శ్రీకాకుళం అర్బన్: ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉత్తమ గురువులకు పురస్కారాలు

శ్రీకాకుళం క్రైమ్: టీచర్స్ డే సందర్భంగా గురువారం శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన డీఈఓ తిరుమల చైతన్య ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.



అవార్డు అందుకుంటున్న శ్రీకూర్మం హెచ్ఎం మల్లారెడ్డి దేవరాణి



సామవేదం వెంకట నాగేశ్వరి, ఎస్‌జీటీ, బొంతువలస



వాల్లేటి సత్యనారాయణ, హెచ్ఎం, మెట్టవలస



సామవేదుల రమణ, హెచ్ఎం, బెజ్జిపురం



బెహరా భాస్కరరావు, హెచ్ఎం, అర్జునవలస



పారుమళ్ల వసంతలక్ష్మి, ఎస్‌జీటీ, లక్ష్మీపురం



ఎం.సూర్యకళ, ఎచ్చెర్ల కేజీబీవీ ప్రత్యేకాధికారి



సదాశివ ప్రధాన్, ఎస్ఏ, ఫాజుల్‌బాగ్‌పేట



గంద్రేటి వినయ్‌కుమార్, ఎస్ఏ, పాత్రునివలస



ఎం.వెంకటేశ్వరరావు, ఎస్‌జీటీ, కళింగపట్నం



కింతల సత్యనారాయణ, ఎస్ఏ, బలరాంపురం

ఆర్.సుధీర్‌కుమార్, ఎస్ఏ, కొర్ని

మేడాడ జగదీశ్వరరావు, ఎస్ఏ, వొమరవల్లి

విల్లూరి ప్రసాదరావు, ఎస్ఏ, శ్రీకాకుళం

ఎం.వి.కామేశ్వరరావు, ఎస్ఏ, అదపాక

పట్నాల కృష్ణారావు, ఎస్ఏ, కేశవరాయునిపాలెం



టి.పురుషోత్తం, పీఈటీ/పీడీ, శ్రీకాకుళం

ఎల్.సీతారామరాజు, పీఈటీ/పీడీ, అంపోలు

పేడాడ వేదవతి, ఎస్‌జీటీ, శ్రీకాకుళం

సింగూరు శ్రీనివాసరావు, ఎస్‌జీటీ, బమ్మిడివానిపేట

కృష్ణవేణి పేర్ల, ఎస్‌జీటీ, నక్కపేట

తమ్మినేని నారాయణరావు, ఎస్‌జీటీ, ముద్దాడ

జిల్లాలో బ్యాడ్మింటన్ సంఘ సేవలు అమోఘం



మాట్లాడుతున్న డాక్టర్ పి.అంకమ్మ చౌదరి

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో క్రీడాకారుల అభివృద్ధి కోసం, క్రీడల ఆదరణ కోసం నిరంతరం తపిస్తున్న జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నాయకుల సేవలు ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బాయ్ సంయుక్త కార్యదర్శి, శాప్ మాజీ ఎండీ డాక్టర్ పి.అంకమ్మచౌదరి పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఓ హోటల్‌లో గురువారం జిల్లా బ్యాడ్మింటన్ సంఘ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ రాష్ట్రస్థాయి జూనియర్స్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా బ్యాడ్మింటన్ సంఘ బాధ్యులు గణనీయమైన ఏర్పాట్లు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా శ్రీకాకుళం జిల్లాలో మరో బ్యాడ్మింటన్ సంఘం(312/2022) పుట్టుకొచ్చినట్లు తమ దృష్టికి వచ్చినట్టు డాక్టర్ అంకమ్మ చౌదరి వెల్లడించారు. ఇలాంటి బోగస్ సంఘాలను క్రీడాకారులు నమ్మవద్దని, తల్లిదండ్రులు సైతం అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ప్రస్తుతం కిల్లంశెట్టి సాగర్, మెట్ట అశోకుమామార్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఉన్న జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ శ్రీకాకుళంకు మాత్రమే బీఏఐ గుర్తించిన ఏపీబీఏ గుర్తింపునిచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా చీఫ్ పాట్రన్ డాక్టర్ గూడేన సోమేశ్వరరావు, జిల్లా బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షులు కిల్లంశెట్టి సాగర్, సీఈఓ సంపతిరావు సూరిబాబు, ఉపాధ్యక్షులు గురుగుబెల్లిప్రసాద్, మార్నిరత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

సేతుమాధవ్‌కు అభినందనలు



సేతుమాధవ్‌ను అభినందిస్తున్న అధికారులు, చెస్ సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఫ్రాన్స్‌లో జరిగిన అంతర్జాతీయ ఫిడే చెస్ రేటింగ్స్‌లో జిల్లాకు చెందిన ఎళ్లు మహంతి సేతుమాధవ్ రాణించాడు. ఫిడే మాస్టర్‌గా 45 రోజులపాటు ఫ్రాన్స్‌లో వివిధ టోర్నీల్లో ప్రాతినిధ్యం వహిస్తూ 2311 వరకు రేటింగ్స్ పెంచుకుని జిల్లాకు చేరుకున్నాడు. అలాగే ఫిడే మాస్టర్ టైటిల్ హోదాను కూడా సాధించాడు. ఈ సందర్భంగా సేతమాధవ్‌ను జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బగాది కిషోర్, విశాఖపట్నం సర్కిల్ అటవీ అధికారి శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి, ధర్మ రక్షిత్, శ్యామ్‌సుందరం, చంద్రమౌళి, సనపల భీమారావు తదితరులు అభినందించారు.

నేడు నగరంలో విద్యుత్ సరఫరా బంద్

అరసవల్లి: నగరంలోని డి-2 పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో డీసీసీబీ కాలనీ, గోవిందనగర్ కాలనీ, ఇందిరానగర్ కాలనీ, కృష్ణానగర్ కాలనీ, తిలక్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ ఎస్.బయ్యన్నాయుడు, డీ-2 ఏఈ సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డీ-1 పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల నేపథ్యంలో విశాఖ-ఎ కాలనీ, పెద్దపాడు రోడ్డు, బ్యాంకర్స్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, మేజర్స్ కాలనీ, జి.టి రోడ్డు, చిన్నబరాటం వీధి, గూనపాలెం, ఏడు రోడ్ల కూడలి, గుడి వీధి తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

నేడు విద్యుత్ కోత అమలు

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు, లైన్ల నిర్వహణ కోసం శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ కోత అమలు చేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ ఎస్.బయ్యన్నాయుడు గురువారం ప్రకటనలో తెలిపారు. ఫరీదుపేట, ఎస్ఎంపురం, లింగాలపేట, కేశవరావుపేట, రాజీవ్‌నగర్ కాలనీల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందన్నారు.

సంక్షిప్తంగా..

ఆర్‌జీయూకేటీలో పుస్తకావిష్కరణ



పుస్తక ఆవిష్కరణలో ఆర్‌జీయూకేటీ డైరెక్టర్ కేవీజీడీ బాలాజీ, అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) ఎస్ ఎం పురం క్యాంపస్‌లో గురువారం స్థానిక ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మహమ్మద్ ఆషిక్, ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఈసీఈ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీన్ సంయుక్తంగా రాసిన 'ఏ హ్యాండ్ బుక్ ఫర్ ప్రాజెక్ట్స్ ఆన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆర్‌జీయూకేటీ డైరెక్టర్ కేవీజీడీ బాలాజీతో కూడిన అధికారులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. పరిశోధన, నూతన ఆవిష్కరణకు విద్యార్థులు ప్రాధాన్యత ఆవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ కొర్ల మోహన్‌కృష్ణ చౌదరి పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

శ్రీకాకుళం అర్బన్: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే యూనియన్ బ్యాంక్ లక్ష్యమని విశాఖపట్నం డిప్యూటీ జోనల్ హెడ్ శంకరరావు అన్నారు. శ్రీకాకుళంలోని డే అండ్ నైట్ కూడలి వద్ద యూనియన్ బ్యాంకును నగరంలోని రామకృష్ణ థియేటర్ సందులోని కిల్లానా కాంప్లెక్స్‌లోకి మార్పు చేసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ జోనల్ హెడ్ శంకరరావు మరియు రీజనల్ హెడ్ తిలక్, డిప్యూటీ రీజినల్ హెడ్స్ రవి, శుభ్ నారాయణ, బ్రాంచ్ మేనేజర్ రామచంద్ర బెహరా, ఆఫీసర్ సంఘ నాయకులు కేతేశ్వరరావు, అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి శ్రీనివాసులు, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో మున్సిపల్ కమిషనర్

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని నగర పాలక సంస్థ నూతన కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాద్ తొలి సారి దర్శించుకున్నారు.

అరసవల్లి: జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ (ఎస్పీ క్యాడర్) వై.బి.పి. టి.ఎ.ప్రసాద్ తొలిసారిగా అరసవల్లి సూర్యనారాయణ స్వామిని గురువారం దర్శించుకున్నా రు.

అప్రమత్తంగా ఉండాలి

గార: అక్రమ చొరబాట్లు జరగకుండా తీర ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని మెరైన్ అదనపు ఎస్పీ జీబీ ఆర్ మధుసూదనరావు (విశాఖపట్నం) అన్నారు. సాగర్‌కవచ్‌లో భాగంగా రెండో రోజు గస్తీని ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు కళింగపట్నం మెరైన్ సీఐ బి.ప్రసాదరావు ఉన్నారు.

మట్టి గణపతుల పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్: సిక్కోలు పక్కాలోకల్ చారిటబుల్ ట్రస్టు అధినేత రాయితీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాతబస్టాండు వద్ద గురువారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జైభీమ్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాయితి చంద్రశేఖర్ పాల్గొన్నారు. జీటీ రోడ్డులోని ఎస్ఎస్ జ్యుయలరీస్ అధినేతయ ధనలక్ష్మీ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పాలకొండ రోడ్డులోని విజయ గణపతి ఆలయం వద్ద శుక్రవారం మట్టి వినాయకుల పంపిణీ ఉంటుందని అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మలు తెలిపారు.

రెండున్నర కిలోల వెండి చోరీ

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట పంచాయతీ పరిధి ఉషోదయ కాలనీలోని ఓ ఇంటిలో రెండున్నర కిలోల వెండి చోరీకి గురైంది. ఈ కాలనీలో శ్రీకాకుళం నక్క వీధికి చెందిన సింహాద్రి హర్షవర్ధన్ అనే వ్యక్తి ఇల్లు నిర్మిస్తున్నారు. పక్కన ఉన్న ఇంటికి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గురువారం గుర్తించి, ఆ ఇంటి యజమాని సత్యలక్ష్మికి ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. రెండు నెలల క్రితం ఇంటికి తళం వేసి కుటుంబ సభ్యులతో ఆమె విదేశాల్లో ఉంటుంది. వీడియో కాల్ ద్వారా పరిస్థితి గమనించింది. ఇంటిలోని రెండున్నర కిలోల వెండి వస్తులు చోరీకి గురైనట్లు గుర్తించింది. ఆమె రావటం సాధ్యం కాకపోవటంతో హర్షవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ఏఎస్సై శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టెంపుల్ టూరిజంపై సమీక్ష

శ్రీకాకుళం పాతబస్టాండ్ : జిల్లాలోని పర్యాటక కేంద్రాలు, ప్రముఖ ఆలయాలను కలుపుతూ కళింగ టెంపుల్ సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేయాలని, అందుకు తగ్గ ప్రతిపాదనలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల ప్రగతిపై కలెక్టర్ కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. పలు ప్రాజెక్టులపై చర్చించారు.

19న డీసీసీబీ వార్షికోత్సవ సభ

శ్రీకాకుళం అర్బన్: ది జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 88వ వార్షికోత్సవ మహాజనసభ ఈ నెల 19న శ్రీకాకుళంలోని డీసీసీబీ బ్యాంక్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సీఈవో డి.వరప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 6న సభ జరగాల్సి ఉన్నా అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు పేర్కొన్నారు.